# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2022 నాటికి 75 ఏళ్లు పూర్తికానున్న సందర్భంగా 2018 నవంబరులో నీతి ఆయోగ్ 'స్ట్రాటజీ ఫర్ న్యూ ఇండియా @ 75 (అభినవ్ భారత్ @ 75)' పేరిట ఒక నివేదికను రూపొందించింది.

బి) ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నివేదికకు ముందుమాట రాశారు. నవభారత నిర్మాణం కోట్లాది భారతీయుల ఆకాంక్షగా అభివర్ణించారు. అభివృద్ధి అందరి లక్ష్యంగా మారాలని కోరారు.

సి) దేశాన్ని 2022 నాటికి నాలుగు ట్రిలియన్ డాలర్ల (సుమారు 280 లక్షల కోట్ల రూపాయలు) ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం నివేదికలోని కీలక లక్ష్యం. తలసరి ఆదాయాన్ని పెంచడం, అవినీతి, బంధుప్రీతి లేని, పారదర్శకమైన, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, సమాన అవకాశాలు గల దేశంగా తీర్చిదిద్దడం లక్ష్యాల్లో ప్రధానమైనవి.

డి) 'సబ్‌కా సాథ్ - సబ్‌కా వికాస్' నినాదం ప్రాతిపదికగా అభివృద్ధి అజెండా అమలు, రైతుల ఆదాయం రెట్టింపు, 'భారత్‌లో తయారీ' కార్యక్రమం బలోపేతం, వస్తుసేవల ఎగుమతులను 2022-23 నాటికి 800 బిలియన్ డాలర్లకు పెంచడం, ఏటా నూతన ఉద్యోగాల కల్పన, 'ఆయుష్మాన్ భారత్' పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయడం; శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దీటైన శక్తిగా ఎదగడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం నివేదికలోని మరికొన్ని ముఖ్యాంశాలు.

1) ఎ మాత్రమే
2) ఎ, బి మాత్రమే
3) ఎ, సి, డి మాత్రమే
4) అన్నీ

**2.** జాతీయ స్థాయిలో నూతన విద్యా విధాన (ఎన్‌ఈపీ) ముసాయిదాను ఎవరి నేతృత్వంలోని కమిటీ రూపొందించింది?

1) సతీష్ ధావన్
2) కస్తూరిరంగన్
3) మాధవన్ నాయర్
4) రాధాకృష్ణన్

**3.** దేశ విస్తీర్ణంలో 33 శాతం దాకా అడవులు ఉండాలని ఏ సంవత్సరం నాటి జాతీయ అటవీ విధానం నిర్దేశించింది?

1) 1952 2) 1962 3) 1972 4) 1982

**4.** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ఏర్పాటుచేసిన అత్యంత కీలకమైన 8 కేబినెట్ కమిటీల్లో చోటు పొందిన కేంద్రమంత్రి ఎవరు? (ఆర్థిక, పార్లమెంటు, రాజకీయ, భద్రతా వ్యవహారాలు, నియామకాలు, వసతి సౌకర్యాలు, పెట్టుబడులు - ఆర్థికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన - నైపుణ్యాభివృద్ధి అనే 8 కేబినెట్ కమిటీలను ఏర్పాటుచేశారు. విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించడంతోపాటు యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు దేశ చరిత్రలోనే తొలిసారిగా పెట్టుబడులు - ఆర్థికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన - నైపుణ్యాభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేశారు.)

1) ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
2) రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
3) హోంశాఖ మంత్రి అమిత్‌షా
4) విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జయశంకర్

**సమాధానాలు:** 1-4; 2-2; 3-1; 4-3.

## అంతర్జాతీయం

**1.** 2019 జూన్ 5న ఏ దేశం తొలిసారిగా నీటిపై తేలియాడే ప్రయోగ వేదిక నుంచి లాంగ్ మార్చ్ - 11 రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపింది? (దీన్నే ఛాంగ్ ఝెంగ్-11 రాకెట్ అని కూడా పిలుస్తారు. ఇది ఘన ఇంధనంతో నడిచే లాంచ్ వెహికిల్. ఈ దేశం ఎల్లో సముద్రం నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టింది. లాంగ్ మార్చ్-11 రాకెట్ ద్వారా మొత్తం ఏడు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు.)

1) జపాన్ 2) దక్షిణ కొరియా 3) చైనా 4) ఉత్తర కొరియా





www.eenadupratibha.net

**2.** 2019 జూన్ 4న అమెరికా ప్రతినిధుల సభ తాత్కాలిక స్పీకర్‌గా సభా కార్యక్రమాలను నిర్వహించిన భారతీయ అమెరికన్ మహిళ ఎవరు? (ఈ పదవిని చేపట్టిన తొలి దక్షిణాసియా అమెరికన్ మహిళ ఈవిడే. 2016లో తొలిసారిగా ఈమె ఈ సభకు ఎన్నికయ్యారు.)

1) కమలా హ్యారిస్ 2) ప్రమీల జయపాల్

3) స్వాతి దండేకర్ 4) అరుణా మిల్లర్

**3.** ఏ దేశ రాజధాని అయిన ఖర్టూమ్‌లో మిలిటరీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినవారిపై సైన్యం జరిపిన కాల్పుల్లో సుమారు 101 మంది ప్రాణాలు కోల్పోయారు?

1) సూడాన్ 2) టాంజానియా

3) సోమాలియా 4) నైజీరియా

**4.** 2019లో ఏ రోజు నాటికి 'డీ-డే'కు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి? (ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఫ్రాన్స్‌లోని నార్మండీలో ఉన్న అరోమాంచెస్ తీరంలో రెండో ప్రపంచ యుద్ధకాలం నాటి వాహనాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ నాజీల ఆక్రమణలో ఉన్న ఫ్రాన్స్ భూభాగంలోని నార్మండీకి స్వేచ్ఛ కల్పించేందుకు 1944లో ఈ రోజున చరిత్రలోనే అతిపెద్ద సముద్ర మార్గ దాడి జరిగింది. దీనికి ఆపరేషన్ నెప్ట్యూన్ అని పేరు పెట్టారు. దాన్నే 'డీ-డే'గా పిలుస్తున్నారు.)

1) జూన్ 2 2) జూన్ 4 3) జూన్ 6 4) జూన్ 8

**5.** బ్రిటన్ ప్రభుత్వ పరిధిలోని విదేశీ, కామన్వెల్త్ కార్యాలయం (ఎఫ్‌సీఓ)లో ప్రధాన ఆర్థికవేత్తగా నియమితులైన భారత సంతతి వ్యక్తి ఎవరు? (ఈ పదవిలో నియమితులైన తొలి భారత సంతతి వ్యక్తి ఈయనే.)

1) అతుల్ శేఖర్ 2) కుమార్ అయ్యర్

3) కిరణ్ పునేరా 4) ప్రహ్లాద్ జాదవ్

**సమాధానాలు:** 1-3; 2-2; 3-1; 4-3; 5-2.

## రాష్ట్రీయం

**1.** ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) అజేయ కల్లం 2) తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి

3) జీవీడీ కృష్ణమోహన్ 4) ఎల్‌వీ సుబ్రమణ్యం

**2.** తెలంగాణలో పాల వినియోగంలో ఏ జిల్లా అగ్రస్థానంలో నిలిచింది? (రాష్ట్ర పశుసంవర్ధక శాఖ విడుదల చేసిన 2018-19 ఆర్థిక సంవత్సర గణాంకాల ప్రకారం రాష్ట్ర తలసరి పాల వినియోగం నెలకు 4.6 లీటర్లు ఉండగా, అగ్రస్థానంలో నిలిచిన ఈ జిల్లా తలసరి వినియోగం 6.3 లీటర్లుగా ఉంది. ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉంది.)

1) రాజన్న సిరిసిల్ల 2) ఖమ్మం

3) జోగులాంబ గద్వాల 4) ఆదిలాబాద్

**3.** 'కార్మిక బలగం' పై జాతీయ గణాంకశాఖ సర్వే చేసి రూపొందించిన నివేదిక ప్రకారం 2018 డిసెంబరు నాటికి దేశ వ్యాప్తంగా పట్టణాల్లో 23.7 శాతం నిరుద్యోగ రేటు ఉండగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో వరుసగా ఎంత శాతంగా నమోదైంది?

1) 22.9%, 28.8% 2) 24.9%, 30.8%

3) 26.9%, 32.8% 4) 28.9%, 34.8%

**4.** వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, కథా నవలా రచయిత రామాచంద్రమౌళి ఏ దేశానికి చెందిన నాజినామన్ ఫౌండేషన్ అందించే ప్రతిష్ఠాత్మక నాజినామన్ సాహిత్య పురస్కారాన్ని గెలుచుకున్నారు?

1) లెబనాన్ 2) స్వీడన్ 3) నార్వే 4) జర్మనీ

**5.** కింది అంశాల్లో సరైంది ఏది?

ఎ) 2019 జూన్ 8న వెలగపూడి సచివాలయం ప్రాంగణం బయట మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై గవర్నర్ నరసింహన్ 25 మంది ఏపీ కొత్త మంత్రులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

బి) ముఖ్యమంత్రి జగన్ వీరిలో అయిదుగురికి ఉపముఖ్యమంత్రి పదవులను కట్టబెట్టారు. పిల్లి సుభాష్ చంద్రబోస్, అంజాద్ బాషా, ఆళ్ల నాని, కె. నారాయణ స్వామి, పాముల పుష్పశ్రీవాణి ఉప ముఖ్యమంత్రులుగా ఎంపికయ్యారు.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి సరైనవే 4) ఏదీకాదు

**సమాధానాలు:** 1-2; 2-1; 3-3; 4-1; 5-3.

## ఇతరాలు

**1.** ఎల్ సాల్వడార్‌లో నిర్వహించిన 'మిస్ టీన్ వరల్డ్- 2019' టైటిల్ విజేతగా ఎవరు నిలిచారు?

1) సుస్మితా సింగ్, ఇండియా 2) తయాలా రాబిన్‌సన్, దక్షిణాఫ్రికా

3) అనస్తాసియా సిదిర్‌పౌలో, గ్రీస్ 4) గాబ్రియెల్ మరిన్హో, బ్రెజిల్

**2.** ఇటీవల విడుదలైన 'గ్లోబల్ ఇంటర్నెట్ ప్లాట్‌ఫాం జెండర్ పాలసీ 100 మంది అత్యంత ప్రభావశీలుర జాబితా'లో చోటు పొందిన భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాలో మరో అయిదుగురు ప్రవాస భారతీయ మహిళలు కూడా చోటు పొందారు.)

ఎ) రంజనా కుమారి, వారణాసి బి) శ్రుతి కపూర్, కాన్పూర్

సి) ప్రభావతీ దేవి, హైదరాబాద్ డి) అనితా చావ్లా, భోపాల్

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) సి, డి మాత్రమే 4) పై నలుగురూ

**3.** విదేశీయులకు మెక్సికో ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డెన్ మెక్సికానా డెల్ అగ్విలా ఆజ్‌టెకా'ను ఇటీవల ఎవరికి ప్రదానం చేశారు? (గతంలో నెల్సన్ మండేలా, ఎలిజబెత్ రాణి II, సర్వేపల్లి రాధాకృష్ణన్, బిల్‌గేట్స్‌కు ఈ పురస్కారం దక్కింది.)

1) మన్మోహన్ సింగ్ 2) ప్రణబ్ ముఖర్జీ 3) ప్రతిభా పాటిల్ 4) అందరికీ

**4.** 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో దేశంలో అత్యధికంగా లాభాలు ఆర్జించిన ప్రభుత్వ రంగ సంస్థల జాబితాలో ఏ సంస్థ అగ్రస్థానంలో నిలిచింది? (దేశీయంగా అత్యధిక లాభాలు ఆర్జిస్తున్న కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా నాలుగో ఏడాది అగ్రస్థానం దక్కించుకుంది.)

1) బీహెచ్‌ఈఎల్ 2) బీపీసీఎల్ 3) ఎన్‌టీపీసీ 4) ఓఎన్‌జీసీ

**5.** భారత వాతావరణ విభాగం (ఐఎండీ - ఇండియా మెటియోరాలాజికల్ డిపార్ట్‌మెంట్) అధిపతిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

1) మృత్యుంజయ మహాపాత్ర 2) సోమేష్ కుమార్

3) వికాస్ బెనర్జీ 4) మోహన్ కనోజ్

**6.** 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ పీస్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లీన్ ఎయిర్ గేమ్స్‌లో పర్యావరణ పరిరక్షణపై కీలకోపన్యాసం చేసిన భారత ప్రముఖుడెవరు?

1) జగ్గీ వాసుదేవ్ 2) బాబా రామ్‌దేవ్ 3) శ్రీశ్రీ రవిశంకర్ 4) అందరూ

**7.** 'ది ఫ్యూచర్ ఈజ్ ఏషియన్' పుస్తకాన్ని ఎవరు రచించారు? (చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ - బీఆర్ఐ ప్రాజెక్టు అంతర్జాతీయంగా ఆసియా ఆధిపత్యానికి నాంది పలుకుతుందని ఈ పుస్తకంలో విశ్లేషించారు.)

1) అమర్త్య సేన్ 2) పరాగ్ ఖన్నా 3) చేతన్ భగత్ 4) సతీష్ పటేల్

**సమాధానాలు:** 1-1; 2-2; 3-3; 4-4; 5-1; 6-3; 7-2.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**